8 మందికి జైలు శిక్ష

వాంకిడి, డిసెంబర్ 18 : భూతగాదా విషయంలో కుల బహిష్కరణ చేసిన 8 మంది కుల పెద్దలకు నెల పాటు జైలు శిక్ష, రూ.5 వేల చొప్పున జరిమానా విధిస్తూ స్పెషల్ పీసీఆర్ కోర్టు ఆదిలాబాద్ జడ్జి టీ.దుర్గా రాణి బుధవారం తీర్పు ఇచ్చారు. ఎస్ఐ ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం వాంకిడి మండల కేంద్రంలోని రాంనగర్‌కి చెందిన నౌగడే ఆత్మారాం కుమారుడు సుభాష్ భూతగాదా విషయంలో వారిని మూడేళ్ల పాటు కుల బహిష్కరణ చేస్తూ కుల పెద్దలు నౌగడే దాదాజీ, నౌగడే బాబురావు, నౌగాడే బాహుజీ, చాప్లె సీతారాం, దరి బిజ్జి, నౌగడే రమేశ్, నౌగడే పెంటు, లోనరే నాందేవ్ పంచులు తీర్మానించారు. ఈ విషయమై 8 మే 2020న బాధితుడు ఆత్మారాం వాంకిడి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా 8 మందిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా నేరం రుజువుకావడంతో నిందితులకు నెల పాటు జైలు శిక్షతో పాటు రూ.5 వేల చొప్పున జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చింది. శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు అభినందించారు.

విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు

దండేపల్లి, డిసెంబర్18: ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంకం కలిగించినందుకు మండలంలోని కొత్త మామిడిపెల్లికి చెందిన నలిమెల సుధాకర్ అలియస్ సుధీర్‌ను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ ఉదయ్‌కిరణ్ తెలిపారు. ఈ నెల 14న సాయంత్రం 4గంటలకు మండల వ్యవసాయాధికారి అంజిత్‌కుమార్ తన విధుల్లో భాగంగా గ్రామంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రానికి వెళ్లాడు. అక్కడ రైతులతో మాట్లాడుతున్న సమయంలో అక్కడే ఉన్న సుధీర్ మధ్యలో కలగజేసుకొని వ్యవసాయాధికారి విధులకు ఆటంకం కలిగించాడు. వ్యవసాయాధికారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టులో హాజరుపరిచి, రిమాండ్‌కు తరలించామన్నారు.

దరఖాస్తు చేసుకోండి

నస్పూర్, డిసెంబర్ 18 : ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐలో 60 శాతం మార్కులతో రెండేళ్ల కాల పరిమితి గల కోర్సులో ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులకు పాలిటెక్నిక్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశం పొందడానికి బ్రిడ్జి కోర్సు సెషన్ 2025-26 కోసం జనవరి 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని మంచిర్యాల ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ రమేశ్ బుధవారం తెలిపారు.

మినీ జాబ్ మేళా

హాజీపూర్, డిసంబర్ 18 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐలో నిర్వహించిన మినీ జాబ్ మేళాలో జిల్లాలోని 96 మంది నిరుద్యోగ అభ్యర్థులు మెడ్‌ప్లస్- కరీంనగర్ సంస్థలో ఎంపికయ్యారని జిల్లా ఉపాధి కల్పనాధికారి రవికృష్ణ ప్రకటనలో తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

I, BAQRI ORWA BIN EQBAL (Old name) S/o. EQBAL BIN ABDULLA BAQRI, R/o. H.No.4-3-364,Bhuktapur,Adilabad.Is Here is hereby Change My Name as "ANAS BIN IQBAL" (New Name) as per my all Educational And Identification proofs. Holding Passport No.P2610360, Dt : 24.05.2016 to 23-05-2021, issued at Hyderabad. Hence Declared.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
బెల్లంపల్లి: 91827 77671, 91827 77677

బాధిత కుటుంబాలకు పరామర్శ

కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న భూక్యా జాన్సన్‌నాయక్

జన్నారం, డిసెంబర్ 18 : మండలంలోని దేవునిగూడ, కవ్వాల్ హాస్టల్ తండాకు చెందిన కళ్లెం పుష్పలత, బదావత్ మూన్‌సింగ్ ఇటీవల మృతి చెందగా వారి ఇండ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను ఖానాపూర్ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్‌నాయక్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు సులువ జనార్దన్, ఫజల్‌ఖాన్, పేరం శ్రీనివాస్, స్వదేశీరావు, వోలాల నర్సాగౌడ్, బాలసాని శ్రీనివాస్‌గౌడ్, జంగ సంతోష్ తదితరులున్నారు.

బయో సైన్స్ టాలెంట్ టెస్ట్‌కు ఎంపిక

దండేపల్లి, డిసెంబర్18: దండేపల్లి మండలంలోని గుడిరేవు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి జీ అంజి రాష్ట్ర స్థాయి బయో సైన్స్ టాలెంట్ టెస్ట్‌కు ఎంపికయ్యాడు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ బయో సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి బయో సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో మొదటి స్థానంలో నిలిచి హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రాష్ట్ర బయో సైన్స్ 2024 టాలెంట్ టెస్ట్‌కు ఎంపికయ్యారు. టాలెంట్ టెస్ట్‌కు ఎంపికైన విద్యార్థిని డీఈవో యాదయ్య, హెచ్ఎం మల్లూరి శ్రీనివాస్, గైడ్ టీచర్ సల్మా, ఉపాధ్యాయులు అభినందించారు.

వ్యవసాయ రంగంలో డీలర్లది కీలక పాత్ర

హాజీపూర్, డిసెంబర్ 18 : వ్యవసాయ రంగంలో డీలర్లది కీలకపాత్ర అని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కల్పన పేర్కొన్నారు. బుధవారం మండలంలోని గుడిపేటలో ఉన్న రైతు వేదికలో ఇన్‌పుట్ (డిప్లామా ఇన్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ ఫర్ ఇన్‌పుట్ డీలర్స్) డీలర్లకు ఏర్పాటు చేసిన 48 వారాల డిప్లామా కోర్సు శిక్షణ బుధవారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి హాజరై జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కల్పన శిక్షణ పొందిన డీలర్లకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో డేసి నిర్వాహకులు శశిధర్, మండల వ్యవసాయ అధికారి కృష్ణతో పాటు శిక్షణ పొందిన డీలర్లు పాల్గొన్నారు.

టీఎన్జీవో సభ్యత్వ నమోదు

హాజీపూర్, డిసెంబర్ 18 : మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి నియోజకవర్గంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ (టీఎన్జీవో) ఉద్యోగుల సంఘ సభ్యత్వం చేపట్టారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి బెల్లంపల్లి యూనిట్‌కు సంబంధించిన రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీ రాజ్, బీసీ సంక్షేమ కార్యాలయం, మెడికల్ అండ్ హెల్త్ కార్యాలయాల్లో సభ్యత్వ నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో నాయకులున్నారు.

టీఎన్జీవో కార్యాలయానికి స్థలం కేటాయించాలి

బెల్లంపల్లిలో తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో బెల్లంపల్లి ఆర్డీవో కార్యాలయ పరిపాలనాధికారి కృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, వెంకటేశ్‌తో పాటు టీఎన్జీవో నాయకులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రీడా పోటీలను విజయవంతం చేయాలి

నస్పూర్, డిసెంబరు 18 : సీఎం కప్ 2024 పోటీల్లో భాగంగా జిల్లాలో కొనసాగుతున్న జిల్లా స్థాయి క్రీడా పోటీలను విజయవంతం చేసే దిశగా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో కొనసాగుతున్న జిల్లా స్థాయి క్రీడా పోటీలను అదనపు కలెక్టర్ మోతీలాల్, జిల్లా యువజన క్రీడాభివృద్ధి అధికారి కీర్తి రాజ్‌వీరు, డీఈవో వెంకటేశ్వర్‌రావు, జడ్పీ సీఈవో గణపతితో కలిసి హాజరై పరిశీలించారు. ఈ నెల 27 నుంచి జనవరి 2 వరకు రాష్ట్రస్థాయిలో జరగనున్న పోటీల్లో జిల్లా క్రీడాకారులు రాణించాలని ఆకాంక్షించారు.

జీవశాస్త్రం జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్

నస్పూర్, డిసెంబర్ 18 : మంచిర్యాల జిల్లా బయోసైన్స్ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు బుధవారం జిల్లా సైన్స్ కేంద్రంలో జీవశాస్త్రం జిల్లాస్థాయి టాలెంట్ టెస్టును జీవశాస్త్ర ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో జిల్లా సైన్స్ అధికారి మధుబాబు నిర్వహించారు. ఈ టెస్టులో విజేతలైన వారికి డీఈవో యాదయ్య మెమోంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో మాలవిదేవి, జిల్లా సైన్స్ అధికారి మధుబాబు, హెచ్ఎం దత్తకుమార్, జీవశాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓరియంట్ ఆధ్వర్యంలో శానిటరీ ప్యాడ్స్ పంపిణీ

శానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేస్తున్న ఓరియంట్ అధికారులు

కాసిపేట, డిసెంబర్ 18 : కాసిపేట మండలంలోని దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ ఆధ్వర్యంలో విద్యార్థినులకు 4370 శానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు. దేవాపూర్ ఓరియంట్ కంపెనీ యూనిట్ హెడ్ బాల గిరిధర్ చేతుల మీదుగా దేవాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 550 శానిటరీ ప్యాడ్స్, బాలికల ఆశ్రమ పాఠశాలలో 1420, డీఏవీ పాఠశాలలో 2400, మొత్తం 4370 శానిటరీ ప్యాడ్స్ అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ జీఎం ఆనంద్ కులకర్ణి, ఏటీఎం హెచ్ఆర్ ఉమా శంకర్, లైజనింగ్ ఆఫీసర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

విజేత జట్టుకు కప్ అందజేస్తున్న అధికారులు, నాయకులు, నిర్వాహకులు

తాండూర్, డిసెంబర్ 18 : యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని తాండూర్ సీఐ కే కుమారస్వామి అన్నారు. తాండూర్ సర్కిల్ కార్యాలయ ఆవరణలోని మైదానంలో 15 రోజులుగా కొనసాగుతున్న తాండూర్ ప్రీమియర్ లీగ్ (టీపీఎల్) క్రికెట్ పోటీల బుధవారం ముగిశాయి. ఫైనల్ లో చెన్నై సూపర్ కింగ్స్, కింగ్స్ లెవెన్ పంజాబ్ జట్లు తలపడగా నిర్ణీత 12 ఓవర్లలో చెన్నై సూపర్ కింగ్స్ 105 పరుగులు చేసి విజేతగా నిలిచింది. ప్రత్యర్థి జట్టు కింగ్స్ లెవెన్ పంజాబ్ జట్టు 97 పరుగులు చేసి రన్నర్ గా నిలిచింది. విజేత జట్టుకు రూ. 30 వేల నగదు, కప్ అందజేశారు. రన్నర్ జట్టుకు రూ. 15 వేల నగదు, కప్ ను నిర్వాహకులు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూరం రవీందర్‌రెడ్డి, నాతరి స్వామి, ఎలుక రాంచందర్, చిలువేరి శేషగిరి, తాండూర్, మాదారం ఎస్ఐలు డీ కిరణ్‌కుమార్, సౌజన్య, ప్రీమియర్ లీగ్ నిర్వాహకులు మైదం అనిల్‌కుమార్, మాసాడి శశివర్ధన్, సాలిగామ శివ, అలీంఖాన్, సహాన కిరణ్, సల్మాన్, క్రీడాకారులున్నారు.

ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

మంచిర్యాల ఏసీసీ, డిసెంబర్ 18 : మంచిర్యాల మండల ఎమ్మార్పీఆర్ పీఎస్ నూతన కమిటీని బుధవారం పట్టణంలోని రాజీవ్‌నగర్‌లో ఎంఆర్ పీఎస్ రాష్ట్ర అధకార ప్రతినిధి సతీశ్ మాదిగ , జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా చిప్పకుర్తి మల్లేశ్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా గారె చంద్రశేఖర్ మాదిగ, కార్యదర్శిగా గోలేటి నవీన్ మాదిగ, సహాయ కార్యదర్శిగా రాజశేఖర్, కోశాధికారిగా తిరుమల వంశీ, సంయుక్త కార్యదర్శిగా జస్వంత్, ప్రచార కార్యదర్శిగా అభిలాష్‌లను ఎన్నుకున్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మెకు మద్దతు

ఆసిఫాబాద్‌లో మద్దతు తెలుపుతున్న వివిధ సంఘాల నాయకులు

వాంకిడి:నల్ల బ్యాడ్జీలు ధరించి సంఘీభావం తెలుపుతున్న ఉపాధ్యాయులు

ఆసిఫాబాద్ టౌన్, డిసెంబర్ 18: డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ గత 9 రోజులుగా ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు వివిధ విభాగాల ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పార్టీలు, సంఘాల నాయకులు మద్దతు తెలుపుతున్నారు. బుధవారం ఆసిఫాబాద్ కలెక్టరేట్ ఎదురుగా 9వ రోజు మానవహారంతో నిరసన తెలిపారు. మాజీ జడ్పీటీసీ నాగేశ్వరరావు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కరుణాగౌడ్ మద్దతు తెలిపి మాట్లాడారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ నెరవేర్చాలన్నారు. అనంతరం ఖమ్మంలో గుండెపోటుతో మరణించిన సీసీవో హేమకు నివాళులర్పించారు. మద్దతు తెలిపిన వారిలో రిటైర్డ్ ఎంప్లాయీస్ నాయకులు గుర్రాల వెంకటేశ్వర్, నాంపల్లి శంకర్, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవ్, ఆసిఫాబాద్, రెబ్బెన మండల విద్యాధికారులు రాథోడ్ సుభాష్, వెంకటేశ్వర్లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా అధ్యక్షురాలు శృతిక, గౌరవ అధ్యక్షుడు మోహన్, ఉపాధ్యక్షురాలు నాగసుధ, ప్రధాన కార్యదర్శి తుకారాం, సంఘం జిల్లా కోశాధికారి నాగేశ్, మీడియా ప్రతినిధి గేడేకార్ సంతోష్, దుర్గం సందీప్, ప్రత్యేకాధికారులు అరుణ, మీనా, సీసీవో సంఘం జిల్లా అధ్యక్షుడు అనూప్ మహేశ్, ఎంఐఎస్ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, సీఆర్పీ అధ్యక్షుడు పవన్, రాజేశ్, పీజీసీఆర్టీలు అన్నపూర్ణ, స్వప్న, పీటీఐ అధ్యక్షుడు సత్యనారాయణ, రమేశ్, ప్రకాశ్, తిరుపతి, శివరాం, ప్రసన్న, స్వప్న, సరస్వతి, సునీల్, సతీశ్, పవన్ పాల్గొన్నారు.

మద్దతుగా ఉపాధ్యాయుల నిరసన

వాంకిడి, డిసెంబర్ 18 : సమగ్రశిక్షా అభియాన్ (ఎస్ఎస్ఏ)ఉద్యోగులను బేషరతుగా రెగ్యులరైజ్ చేయాలని ఎంపీపీస్ పాఠశాల అర్జుగూడ, ప్రాథమికోన్నత పాఠశాల బెండార ఉపాధ్యాయులు కోరారు. బుధవారం(ఎస్ఎస్ఏ)ఉద్యోగుల సమ్మెకు మద్దతుగా మధ్యాహ్న భోజనం విరామ సమయంలో మండలంలోని ఎంపీపీస్ పాఠశాల అర్జుగూడ, ప్రాథమికోన్నత పాఠశాల బెండార పాఠశాలలలోని ఉపాధ్యాయులు నల్లని బ్యాడ్జీలు ధరించి ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మెకు మద్దతుగా సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ధర్మాబాయి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు జగదీశ్, శ్రీనివాస్, ప్రశాంత్, సంతోష్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట..

నస్పూర్, డిసెంబర్ 18 : నస్పూర్‌లోని కలెక్టరేట్ ఎదుట 9 రోజులుగా రిలే దీక్షలు చేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు బీఎస్పీ నాయకులు బుధవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి కాదాసి రవీందర్‌మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేంద్ర ప్రసాద్, రాజేశ్, నాయకులు తిరుపతి, సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

- బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్

మాట్లాడుతున్న బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్

మందమర్రి, డిసెంబర్ 18: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ పట్టు సాధించాలని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ సూచించారు. మందమర్రిలోని సింగరేణి పాఠశాల మైదానంలో బుధవారం నిర్వహించిన శ్రీచైతన్య పాఠశాలల జోనల్ స్థాయి క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కబడ్డీ, ఖోఖో, త్రోబా ల్, 100, 400 మీటర్ల పరుగు పందెం పోటీలు నిర్వహించగా మంచిర్యాల, బెల్లంపల్లి, మందమర్రి, లక్షెట్టిపేట, గోదావరిఖని, కాగజ్‌నగర్ పాఠశాలలకు జట్లు తలపడ్డాయి. జోనల్ పరిధిలోని శ్రీచైతన్య పాఠశాలలకు చెందిన వెయ్యి మంది విద్యార్థులు పాల్గొన్నారు. నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విజేతలను శ్రీచైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య అభినందించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, శ్రీచైతన్య పాఠశాలల డివిజనల్ మేనేజర్ సదాశివరెడ్డి, మంచిర్యాల అసిస్టెంట్ మేనేజర్ అరవింద రెడ్డి, కరీంనగర్ అసిస్టెంట్ మేనేజర్ ఎం.రాజు, అన్ని పాఠశాలల హెచ్ఎంలు, కో ఆర్డినేటర్లు, ఉపాధ్యాయులున్నారు.

రైస్‌మిల్లర్లు బకాయిలు చెల్లించాలి

నస్పూర్, డిసెంబర్ 18 : జిల్లాలో వరి ధాన్యానికి సంబంధించి బకాయిలను రైసుమిల్లర్లు త్వరగా చెల్లించాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ మోతీలాల్‌తో కలిసి రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో జాప్యం జరుగుతుందన్నారు. మిల్లర్లు ప్రభుత్వానికి చేయాల్సిన చెల్లింపులు త్వరగా చేయాలని, బకాయి లేకుండా చూసుకోవాలన్నారు. రైస్ మిల్లుల నుంచి 9,272 మెట్రిక్ టన్నుల ధాన్యం అందించినట్లు తెలిపారు. రైస్ మిల్లర్లు బకాయి ఉన్న రూ.93 కోట్లను ఈ నెల 21లోగా బకాయిలను చెల్లించాలన్నారు. లక్ష్య సాధనలో నిర్లక్ష్యం వహిస్తూ తక్కువ శాతం చెల్లింపులు చేసిన 21 రైస్ మిల్లుల యాజమాన్యాలపై నిబంధనల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.

సింగరేణికి బకాయిలు చెల్లించాలి

శ్రీరాంపూర్, డిసెంబర్ 18 : సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం ఉన్న బకాయిలపై అసెంబ్లీలో ఎమ్మెల్యేలు చర్చించి ఇప్పించాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్ ఎస్ఆర్పీ 1గనిపై సమావేశంలో మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

పేకాడుతున్న ఐదుగురి అరెస్ట్

బెల్లంపల్లి, డిసెంబర్ 18 : పట్టణంలోని కన్నాలబస్తీలోని ఓ ఇంట్లో పేకాడుతున్న వారిపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. బుధవారం కన్నాల బస్తీలోని ఏలూరి రవి ఇంట్లో పేకాడుతున్నారనే సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్ఐ లచ్చన్న ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేసినట్లు సీఐ రాజ్‌కుమార్ తెలిపారు. రవితో పాటుగా కన్నాల గ్రామానికి చెందిన గడికొప్పుల భీమయ్య, అశోక్‌నగర్‌కు చెందిన ఎమ్.ఏ.నబీ, 24 డిప్ ఏరియాకు చెందిన ఆరె పల్లి పోశం, గ్రౌండ్ బస్తీకి చెందిన దాగం చరణ్ పేకాడుతూ పట్టుబడినట్లు పేర్కొన్నారు. వారి వద్ద నుంచి రూ.10,610 నగదు, పేక ముక్కలు స్వాధీనం చేసుకుని నిందితులను వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఆయన వెల్లడించారు.

వ్యాపారులకు స్థలం కేటాయింపు

బెల్లంపల్లి, డిసెంబర్ 18 : పట్టణంలోని బజార్ ఏరియాలో రోడ్డుకు ఇరువైపులా తోపుడు బండ్లు, ఇతర వ్యాపారాలు చేసుకుంటున్న చిరువ్యాపారులకు ఇంటిగ్రేటేడ్ మార్కెట్ ముందు బంకర్ ఏరియా ఖాళీ స్థలంలో విక్రయించేందుకు తాత్కాలికంగా స్థలం కేటాయించారు. ఈ మేరకు బుధవారం ఆ స్థలాన్ని మున్సిపల్ అధికారులు జేసీబీతో చదును చేయించినట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, చైర్‌పర్సన్ శ్వేత తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

మందమర్రి రూరల్,డిసెంబర్ 18 : సుప్రీం కోర్టు తీర్పు మేరకు రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బురి సతీశ్ మాదిగ డిమాండ్ చేశారు. అన్నారు. బుదవారం ప్రభుత్వ కళాశాల ఆవరణలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య మాదిగ,మందమర్రి మండల నాయకులు జీడి సారంగం మాదిగ, నాయకులు ఆసంపల్లి శివకుమార్ మాదిగ, చిలుముల రాజ్ కుమార్ మాదిగ, ఆసంపల్లి అఖిల్ మాదిగ, అసంపల్లి అనిల్ మాదిగ, అరికిల్ల ప్రసాద్ మాదిగ, చిప్పకుర్తి మురారి మాదిగ పాల్గొన్నారు.

జనజీవన స్రవంతిలోకి రావాలి : డీఎస్పీ రామానుజన్

నిత్యావసర సరుకులు అందజేస్తున్న డీఎస్పీ రామానుజన్

పెంచికల్ పేట్, డిసెంబర్ 18 మావోయిస్టులు వనాలను వదిలి జనజీవన స్రవంతిలోకి రావాలని కాగజ్‌నగర్ డీఎస్పీ రామానుజన్ సూచించారు. బుధవారం మండలంలోని అగర్‌గూడలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 'పోరు కన్న.. ఊరు మిన్న' కార్యక్రమంలో భాగంగా మావోయిస్టు దరి అంకుబాయి కుటుంబ సభ్యులకు నిత్యావసర సరుకులు, దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేశారు. మావోయిస్టులు అజ్ఞాతంలో ఉండి సాధించేదేమీ లేదన్నారు. లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డ్‌తో పాటు ఐదు ఎకరాల భూమి, ఆటో లేదా ట్రాక్టర్ తదితర జీవనోపాధి కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ రూరల్ సీఐ శ్రీనివాసరావు , ఎస్ఐ కొమురయ్య తదితరులున్నారు.

స్క్రాప్ దుకాణంలో సింగరేణి ఇనుప సామగ్రి పట్టివేత

మందమర్రి, డిసెంబర్ 18: బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌లో బాలు, శ్రీనివాస్‌కు చెందిన ఇనుప సామగ్రి స్క్రాప్ దుకాణంలో సింగరేణికి చెందిన ఇనుప సామగ్రిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం మందమర్రి ఏరియా సీనియర్ సెక్యూరిటీ అధికారి నగునూరి రవి, సీనియర్ ఇన్‌స్పెక్టర్ సుంకరి రమేశ్, జూనియర్ ఇన్‌స్పెక్టర్ చంద్రమౌళి సిబ్బందితో కలిసి బెల్లంపల్లిని దుకాణంలో తనిఖీ చేశారు. సింగరేణి బొగ్గు గనుల్లో వివిధ అవసరాలకు వినియోగించే రోలర్స్, రేయిల్స్, ఇతర వెయ్యి కిలోల ఇనుప సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన సామగ్రి విలువ రూ.40 వేలు ఉంటుందని తెలిపారు. సింగరేణి సీల్ వేసిన బ్యాగులతోనే నేరుగా విక్రయించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పట్టుబడిన సామగ్రిని ఏరియా స్టోర్‌కు తరలించారు. ఏరియా జీఎం దేవేందర్ ఆదేశాల మేరకు స్టోర్ అధికారులు సంఘటనపై విచారణ చేస్తున్నారు. స్క్రాప్ దుకాణం తనిఖీ చేసిన వారిలో ఇన్‌చార్జి జమేదార్ శ్రీనివాస్ రావు, స్వామి, మల్లేశ్ తదితరులున్నారు.

జీతాల పెరుగుదలపై ప్రకటన చేయాలి

రెబ్బెన, డిసెంబర్ 18: సింగరేణి కాంట్రాక్టు కార్మికుల జీతాల పెరుగుదలపై ఈ నెల 23న స్పష్టమైన ప్రకటన చేయాలని, లేదంటే 27వ తేదీన గోలేటి జీఎం కార్యాలయం ముట్టడిస్తామని తెలంగాణ బొగ్గు గనుల కాంట్రాక్టు కార్మికుల సం ఘం(టీబీజీకేఎస్) అధ్యక్షుడు అంబాల ఓదెలు హెచ్చరించారు. బెల్లంపల్లి ఏరియా లోని గోలేటిటౌన్‌షిప్ లో గల తెలంగాణభవన్‌లో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు, ఏరియా కార్యదర్శి మారిన వెంకటేశ్వర్లు, అలవేణి సంపత్‌కుమార్, తెలంగాణ బొగ్గు గనుల కాంట్రాక్టు కార్మికుల సంఘం బెల్లంపల్లి ఏరియా జనరేటర్ ధన్‌రాజ్, ఉపాధ్యక్షుడు విజయ్, సహాయ కార్యదర్శి వెంకటచారి, కోశాధికారి ప్రవీణ్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరి గోపాల్, రాజన్న, ప్రభాకర్ ఉన్నారు.

కంపు కొడుతున్న కాజీపుర కాలనీ..

చెన్నూర్, డిసెంబర్ 18: చెన్నూర్ మున్సిపాలిటీలోని కాజీపుర కాలన